
## మినీ కథ



# మగువ మనసు

## -వేణుప్రియ

కాలుగాలిన పిల్లిలా ఇంట్లోకీ, వీధిలోకీ తిరుగుతోంది సుజాత. నిన్న భర్త కాంప్‌కు వెళ్ళినప్పటి నుండి సుజాతకు మనసు మనసులో లేదు. ధ్యాసంతా భర్త మీదే.

సుజాత, సుధాకర్‌లకు ఈమధ్యనే పెళ్ళయింది. పెళ్ళి కాక పూర్వం సుజాత, అందరు కన్నెపిల్లల్లాగానే, ఎన్నో కలలు గని ఆ తర్వాతే అడుగుపెట్టింది గృహిణిగా.

అందుకే ముఖ్యంగా భర్త ఆఫీసు నుండి రాగానే తనతోనే గడపాలన్నది సుజాత కోరిక.

నిన్న సుధాకర్ ఇంటికి రాగానే, కాంప్ కెళ్తున్నాననీ, రేపు మధ్యాహ్నానికంతా వచ్చేస్తానంటూ వెళ్ళాడు.

అదిగో, అప్పటినుండీ మొదలయింది సుజాత బాధ. భర్త వెళ్ళినప్పటినుంచీ, 'ఎప్పుడొస్తారా!' అని ఎదురుచూపు. ఆయన పైనే ఆలోచనలు. ప్రొద్దుపోక పేపర్ తీస్తే, అందులో బస్సు తిరగబడి ప్రయాణీకులు చనిపోయారన్న వార్త. అసలే భర్త ధ్యాసలో ఉన్న సుజాతకు అనుమానం, భయం మొదలయింది.

సుధాకర్ చనిపోయినట్టు, తను ఏడుస్తున్నట్టు ఊహించుకుని, భయపడి, కాస్సేపు ఏడుస్తూ పడుకుంది.

మళ్ళీ కాస్త నిబ్బరం తెచ్చుకుని, 'ఛ! ఛ! నేనిలా ఏడుస్తే అపశకునం కదూ' అనుకుంటూ లెంపలేసుకుంది.

భోజనం టైమయిందని, భోజనానికి కూర్చుంటే, తన ప్రక్కనే కూర్చుని ఆఫీసు కబుర్లు చెబుతూ తినే భర్త లేకపోయేటప్పటికి సుజాతకు ముద్ద దిగలేదు.

పడుకుంటే మళ్ళీ ఆలోచన్లు ముసిరాయి సుజాతను. భర్త క్షేమంగా చేరాడో లేదో ఏదైనా ఆక్సిడెంట్ అయిందేమోనన్న ఊహలతో, దిగులుతో నిద్ర రాక తెల్లవార్లూ గడిపేసింది.

తెల్లవారగానే సంతోషంగా లేచింది, భర్త వస్తాడన్న ఉత్సాహంతో. తలంటుకుని, సుధాకర్‌కు నచ్చిన చీర కట్టుకుని, ఆయన కిష్టమైన వంట వండాలని ఉపక్రమించింది సుజాత.

వారుండేది కంపెనీ వారిచ్చిన క్వార్టరులో. వారింటి దొడ్డి గుమ్మం దగ్గర నుంచుంటే, వచ్చే పోయే బస్సులు, బస్సునుండి దిగిన మనుష్యులు కనిపిస్తుంటారు.


వంట చేద్దామనుకున్న సుజాతకు వంటింట్లో కాలు నిలువలేదు. ఊరికే వంటింట్లోకి, దొడ్లోకి తిరుగుతూ వచ్చే పోయే బస్సులను చూస్తూ, వంట చేస్తూ ఒకటే యాతన పడిపోతోంది.

ఇంతలో తలుపు శబ్దం వినిపించింది. భర్త ధ్యాసలోనే ఉన్న సుజాత అతనే వచ్చి ఉంటాడన్న ఊహతో పరుగున వెళ్ళి తలుపుతీసింది. ఎదురుగ నించున్న పోస్ట్‌మేన్‌ను చూసి నీరు కారిపోయింది.

అతను అందించిన ఉత్తరం ఎక్కడి నుండి వచ్చిందోననైనా చూడకుండా, టేబుల్ మీద పడేసి, గబగబ వంట ముగించుకుని, దొడ్డి గుమ్మంలో కూలబడింది.

భర్త తను అడిగిన చీర తెస్తాడో లేదో! వేరే ఏమైనా తన కోసం కానుకగా తెస్తాడేమోనని ఒక ప్రక్క ఆశపడ్తూ, మరోప్రక్క తను అడిగిన చీర కోసం తిరుగుతూ ఏదైనా రోడ్డు ప్రమాదంలో ఇరుక్కున్నారేమోనన్న భయం సుజాతను నిలువనీయలేదు.

వెంటనే దేవుని గదిలోకి వెళ్ళి, దీపాలు వెలిగించి, "స్వామీ, నాకు ఏ వస్తువులూ అక్కర




లేదు. ఆయన క్షేమంగా తిరిగి వస్తే చాలు నీకో కొబ్బరికాయ కొడ్తాన'ని మొక్కి, బేలగా కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

నేనింత ఆరాటపడ్తున్నా ఆయన కోసం! కానీ ఆయన నన్ను తల్చుకుంటుంటారా, కనీసం నేను అడిగినవేమైనా గుర్తు ఉంటాయో, లేదోనని అనుమానంగా నిట్టూర్చింది సుజాత. ఏది ఏమైనా ఆయన ఇంటికి క్షేమంగా చేరితే అంతే చాలు అనుకుని పెరటివేపు వెళ్ళింది.

ఇంతలో తలుపు చప్పుడు. ఈసారి తప్పక ఆయనే వచ్చుంటారు అనుకుని, మళ్ళీ ఉత్సాహంగా చిన్న పిల్లలా పరుగెత్తింది.

తలుపు తీసి సుధాకర్‌ను చూడగానే "అమ్మయ్య! వచ్చేసారా!" ఆర్తిగా అంటూ సూట్ కేస్ అందుకుంది.

"ఆ బస్సు కాస్త లేటయింది! ఏం బస్సులో, ఏమో" అంటూ స్నానం చేయడానికని బాత్రూమ్ వైపు వెళ్ళాడు సుధాకర్.

రాగానే 'ఎలా ఉన్నావ్ సుజా?' అని అడగనందుకు సుజాతకు బాధేసింది. అంతలోనే మళ్ళీ సర్దుకుని 'పాపం ఆ బస్సుల్లో అలసిపోయుంటారులే' అని తనకు తనే నచ్చచెప్పుకుని భోజనానికి రెడీ చేయసాగింది.

అన్నీ అమరుస్తూ, నిన్నటి నుండి ఆయన కోసం తను పడ్డ బాధ, ఆరాటం, తపన భర్తకు చెబితే అతను వేళాకోళం చేసి తనను ఆటపట్టిస్తారని ఊహిస్తూ, ముసి ముసిగా నవ్వుకుంటున్న సుజాత, "నా కోసం ఎవరైనా వచ్చారా?" అన్న భర్త ప్రశ్నకు జవాబుగా—

నిన్న అతని కోసం వచ్చిన ఫ్రెండ్ విషయం చెప్పింది.

"అలా అయితే నేనతన్ని కలిసి వస్తాను. నా కోసం ఎదురు చూడక నీవు భోంచేసేయ్" అంటూ డ్రస్సు మార్చుకుని బయటకు వెళ్ళిపోయాడు సుధాకర్.

ఇన్ని గంటలు అతని కోసం తను పడిన ఆరాటం అతనితో చెప్పుకోవాలనీ, అతని ఒడిలో కరిగిపోవాలనీ, సరదాగా ఇద్దరూ కలిసి భోంచేయాలని అనుకున్న సుజాత బాధగా అతను వెళ్ళిన వైపే చూస్తూండిపోయింది. ★

యద్దనపూడి సులోచనారాణి
ఇటీవలి డైరెక్ట్ నవల
మనోభిరామం
వెల: రూ 15/-
చదివారా?
ఇటీవలి పునర్ముద్రణలు
కలలకౌగిలి......22 రూ
అభిశాపం......20 రూ
అనురాగగంగ......22 రూ
సెక్రెటరీ......25 రూ
స్త్రీలయులు......12 రూ
ఋతువులు నవ్వాయి....22 రూ
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, 500 003
మీకు కావల్సిన పుస్తకాల వెలలో రూ 1/-
తగ్గించి ఎమ్.వో చేస్తే తిరుటపాకి వి.పి
పెట్టి పంపుతాము

గౌతమ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
కరెన్సీనగర్, రామవరప్పాడు (P.O) 521108
విజయవాడ. ఫోన్: 84496
Estd: 1984
ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో మంచి ర్యాంకు సాధించటానికి వీలుగా ఇంటర్మీడియట్ విద్యావిధానం రూపొందించి పూర్తి-రెసిడెన్షియల్ పద్ధతిలో నడుపబడుచున్న ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటి సంస్థ.
- M.P, Bi.P గ్రూపులలో, తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో బాలురకు మాత్రము అడ్మిషన్లు.
- సంవత్సరమునకు 300 పనిదినములతో ప్రతిరోజు షుమారు 12 గంటల WORKING HOURS తో కూడిన నిర్దిష్టమైన విద్యా ప్రణాళిక.
- సెక్షనుకు 30 మంది విద్యార్థులు - ఎఫెక్టివ్ టీచింగ్ మెథడ్స్.
- WEEKLY TEST ల ద్వారా విద్యార్థియొక్క రెగ్యులర్ ఎసెస్ మెంటు.
- హాస్టలులో లెక్చరర్ల మరియు వార్డెన్ల పర్యవేక్షణలో స్ట్రిక్ట్ స్టడీ అవర్లు.
- ఇంటర్ రెండేళ్ళూ విద్యార్థికి మా బాధ్యతాయుతమైన సంరక్షణ.
- ఇంటర్మీడియట్ కోర్సుతో పాటు రెండేళ్ళూ ఎంట్రెన్స్ కోచింగ్.
అడ్మిషను నోటీసు
1985-86 విద్యా సంవత్సరానికి జూ. ఇంటర్‌లో చేరదలచిన విద్యార్థులు రూ. 10/- ఆఫీసులో చెల్లించి గానిలేక ప్రిన్సిపాల్ పేర M.O పంపిగాని అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ పొందవచ్చును. పూర్తి చేసిన అప్లికేషన్లు చేరవలసిన ఆఖరు తేది: 8-6-85.
అడ్మిషన్ టెస్టు: 9-6-85 లేదా 10-6-85 ఉదయం 10 గంటలకు.
ప్రిన్సిపాల్: Dr. K. KOTESWARARAO, M.Sc., Ph.D
ADWORLD